# పర్యావరణహిత జీవనశైలిపై అవగాహన పెంచుకోవాల

## జిల్లా కలెక్టరు పమేలా సత్పథి

**భువనగిరి, జూన్ 5 (వాయిస్ టుడే ప్రతినిధి):** పర్యావరణ హిత జీవనశైలిపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని జిల్లా కలెక్టరు పమేలా సత్పథి అన్నారు. సోమవారం నాడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని భువనగిరి పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ నుండి స్థానిక మండల అభివృద్ధి అధికారి కార్యాలయము వరకు సాగిన పర్యావరణ హిత జీవన శైలిపై నిర్వహించిన అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. మొక్కలు నరకవద్దని, నిషేధిత ప్లాస్టిక్ వినియోగించవద్దని, ఎలక్ట్రానిక్ వ్యర్థాలను తగ్గిద్దామని, ఇంధన వనరులను పొదు పుగా వినియోగించాలని, పర్యావరణాన్ని కాపాడుదామనే నినాదాలతో నిర్వహించిన ర్యాలీలో జాబ్ ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, మహిళా సంఘాల సభ్యులు, వివోఏలు, యువకులు ర్యాలీలో పాల్గొన్నారు.

అనంతరం మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బాల సంరక్షక సదన్ లోని చిన్నారులు మొక్కల యొక్క ఔన్నత్యాన్ని తెలియచేసే కార్యక్రమాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో కాలుష్య నివారణపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణపై



అవగాహన పెంచుకోవాలని, పర్యావరణ హితకరమైన పనులను పాటించాలని, భావి తరాలకు మంచి వాతావరణం కల్పించే కార్యక్రమాలలో పాలుపంచుకోవాలని కోరారు. ప్రాణికోటి జీవనశైలికి ఉపయోగపడే సరక్షిత నీరు, గాలి సద్వినియోగానికి పాటుపడాలని, చెట్లు నరకవద్దని, మొక్కల పెంపకం, మొక్కల సంరక్షణపై అధిక శ్రద్ధ కనబరచాలని, అవసరమైన మేరకే త్రాగునీరు, విద్యుత్ వినియోగించుకోవాలని, వాటిని దుర్వినియోగం చేయవద్దని, ప్లాస్టిక్ వస్తువులను క్రమంగా తగ్గిస్తూ క్లాత్ వస్తువులను వినియోగించాలని, పేపర్ వినియోగంలో పొదుపు పాటించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సి.హెచ్. కృష్ణారెడ్డి, ఎంపిపి నరాల నిర్మల, జడ్పిటిసి బీరు మల్లయ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి టి.నాగిరెడ్డి, ఎస్.సి. కార్పోరేషన్ ఇడి శ్యాంసుందర్, జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి జయపాల్ రెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీలక్ష్మి, కాలుష్య నివారణ మండలి అధికారి సజీనా, జిల్లా పంచాయితీ అధికారి సునంద, జిల్లా ఉద్యానవన అధికారి అన్నపూర్ణ, జిల్లా మార్కెటింగ్ అధికారి సబిత, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి యాదయ్య, జిల్లా యువజన అధికారి ధనంజయ్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# నూతన ట్రాఫిక్ డిసిపి కార్యాలయాన్ని ప్రారంభించిన సైబరాబాద్ సీపీ



సైబరాబాద్: గచ్చిబౌలి లోని మాదాపూర్ డిసిపి ఆఫీసులోని మూడవ అంతస్తులో నూతనంగా నిర్మించిన మాదాపూర్ ట్రాఫిక్ డిసిపి కార్యాలయం, అదనపు ట్రాఫిక్ డిసిపి కార్యాలయాన్ని సోమవారం సైబరాబాద్ పోలీస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.. నూతనంగా ఏర్పాటు చేసిన డిసిపి, ఏడిసిపి కార్యాలయంలో అన్ని మౌలిక వసతులు కల్పించామన్నారు. పెరుగుతున్న ట్రాఫిక్ కు అనుగుణంగా నూతనంగా కొత్త ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లను నార్సింగి, మేడ్చల్, రాయదుర్గం అర్ సి పురం ఏర్పాటు చేశామన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు ట్రాఫిక్ టాస్క్ ఫోర్స్ వంటి పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. రానున్న వర్షాకాలం నేపథ్యంలో వాహనదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది పని చేయాలన్నారు. అలాగే రాయదుర్గం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను మాదాపూర్ మాదాపూర్ ట్రాఫిక్ ఏసిపి హనుమంతరావు రాయదుర్గం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ మరియు సిబ్బంది సమక్షంలో ప్రారంభించారు. సిపి గారి వెంట ట్రాఫిక్ జాయింట్ సీపీ నారాయణ నాయక్, మాదాపూర్ లాం అండ్ ఆర్డర్ డిసిపి శిల్పవల్లి, ఏడీసీపీ నంద్యాల నరసింహారెడ్డి, ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ శ్రీనివాస్ రెడ్డి, గచ్చిబౌలి ఇన్స్పెక్టర్ సురేష్, మాదాపూర్ ట్రాఫిక్ ఏసిపి హనుమంతరావు, గచ్చిబౌలి ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ నవీన్, మాదాపూర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నరసయ్య, రాయదుర్గం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ తదితరులు ఉన్నారు.


# నిత్య కోతల నుండి నిరంతర వెలుగులకు ప్రస్థానం

## ఇది మన విద్యుత్ ప్రగతి
## బిఆర్ఎస్ సీనియర్ నేత ఎర్రబోలు నర్సింహారెడ్డి



**అంబర్ పేట, జూన్ 5, (వాయిస్ టూ డే):** నిత్య కోతల నుండి నిరంతర వెలుగులకు ప్రస్థానంగా తెలంగాణ రాష్ట్రం మారిందని బిఆర్ఎస్ పార్టీ అంబర్ పేట నియోజకవర్గం సీనియర్ నాయకుడు ఎర్రబోలు శ్రీను ఎర్రబోలు నరసింహారెడ్డి అన్నారు. గృహ వాణిజ్య పరిశ్రమలు సహా అన్ని రంగాలకు నిరంతర 24 గంటల విద్యుత్ సరఫరా తెలంగాణలో జరుగుతుందని చెప్పారు. దేశంలో ఏ రాష్ట్రం కూడా ఇవ్వని విధంగా వ్యవసాయ రంగానికి నాణ్యమైన ఉచిత విద్యుత్తును మన సీఎం కేసీఆర్ అందజేస్తున్నారని పేర్కొన్నారు. కోతలు లేని నాణ్యమైన విద్యుత్ సరఫరాతో పరిశ్రమలకు గమ్యస్థానంగా తెలంగాణ మారిందని అన్నారు. రాష్ట్రం ఏర్పడిన అతికొద్ది కాలంలోనే డిమాండ్ లోటు అధిగమించి కేవలం పట్టణాలలో మాత్రమే కాదు పల్లెలలోనే గృహ వాణిజ్య పరిశ్రమల రంగాలకు కూడా 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా జరుగుతుందని, ఇది కేవలం సీఎం కేసీఆర్ కృషి వల్లనే జరిగిందని చెప్పారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత అనేక కొత్త విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల నిర్మాణం, మిగులు విద్యుత్ రాష్ట్రం దిశగా అడుగులు వేస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి జీవనాడి వంటి విద్యుత్తు రంగం అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి చేపట్టిన చర్యల వలన 60 ఏళ్ల సమైక్య పాలనలో సాధ్యం కాని విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, సబ్స్టేషన్లు, లైన్లు నేడు తెలంగాణలో నిర్మించబడ్డాయని, ఇది సీఎం కేసీఆర్ వల్లనే సాధ్యమైందని ఎర్రబోలు నరసింహారెడ్డి ఉద్ఘాటించారు. అలాగే అంబర్పేట నియోజకవర్గంలో కూడా రూపాయలు 72 కోట్ల వ్యయంతో విద్యుత్ అభివృద్ధి పనులు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఆధ్వర్యంలో చేపట్టడం జరిగిందని వివరించారు.

# బాధ్యత కుటుంబానికి బిఆర్ఎస్ ప్రభుత్వం అండ



**దుబ్బాక, జూన్ 5 (వాయిస్ టుడే):** దుబ్బాక మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన చేత్రి రాజయ్య ఇటీవల అనారోగ్యానికి గురై మరణించగా వారి కుటుంబానికి రైతు బీమా నమోదు చేయించడం జరిగింది తెలంగాణ ప్రభుత్వం ప్రైవేటు ప్రవేశపెట్టిన రైతు బీమా పథకం ఎంతగానో ఉపయోగపడుతుంది 59 సంవత్సరాల లోపు ఉన్న రైతు మరణించిన వారికి ప్రభుత్వం తరపున 5 లక్షల రూపాయలు ఇవ్వడం అనేది ఎంతో గొప్ప విషయం భీమ ఇచ్చి ధీమాగా ఉండండి అని చెప్పి ఆపదలో ఆదుకున్న మన గౌరవ ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ సార్ గారికి మరియు రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు గారికి మెదక్ పార్లమెంట్ సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి గారికి ధన్యవాదాలు ఈ కార్యక్రమంలో సర్పంచ్ చేట్టి సంతోష్, లక్ష్మి కృష్ణంరాజు, ఎంపీటీసీ రామ్ రెడ్డి, రైతు సమన్వయ మండల కో ఆర్డినేటర్ శెట్టి భూపతి సమన్వయ అధ్యక్షులు దేవయ్య బి.ఆర్.ఎస్ గ్రామ అధ్యక్షులు కాశయ్య, బి ఆర్ ఎస్ నాయకులు బాబు, శ్రీశైలం, ఉన్నారు..

# గుడి చెరువులోకి మురికినీరు కాంగ్రెస్ శ్రేణులు నిరసన



**వేములవాడ జూన్ 5 (వాయిస్ టుడే):** వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయ చెరువులోకి మురికి నీరు చేరుతుందని సోమవారం కాంగ్రెస్ నేతలు నిరసన చేపట్టారు, రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ పవిత్రమైన రాజన్న ఆలయ గుడి చెరువులోకి పట్టణంలోని పలు వార్డుల నుంచి మురికినీరు చేరి కలుషితమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మిస్తామని చెప్పిన హామీ ఏమైందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# ఎమ్మెల్యేకు ఘన సన్మానం



**అంబర్ పేట:- జూన్ 5, (వాయిస్ టూడే):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం అంబర్పేట క్రౌన్ ఫంక్షన్ హాల్ లో విద్యుత్ ప్రగతి పై సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబోలు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు శ్రీరాములు ముదిరాజ్ మహేందర్ రెడ్డి ప్రవీణ్ కే శ్రీనివాస్, అరుణ్ కుమార్ రెడ్డి, సిహెచ్ చంద్రమోహన్, బంగారు శ్రీనివాస్, బాబు, గోపాల్ మేడి ప్రసాద్ తదితరులు శాలువాతో సన్మానించారు. అంబర్ పేట నియోజకవర్గం లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ నాయకత్వానికి డోకా లేదని, రాబోయే ఎన్నికలలో కాలేరు వెంకటేష్ మళ్లీ విజయం సాధించడం ఖాయం అన్నారు.

# ఎస్సి , ఎస్టీ , మైనార్టీలకు ఎలాగైతే ఫీజు రియంబర్స్మెంట్



**కాచిగూడ, జూన్ 5:** ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీల పట్ల నిర్లక్ష్యం మరియు వివక్షను చూపుతు న్నారని ఎస్సి , ఎస్టీ , మైనార్టీలకు ఎలాగైతే ఫీజు రియంబర్స్మెంట్ అమలు చేస్తున్నారో బీసీలకు కూడా అమలు చేయాలని బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు... కాచిగూడలో తెలంగాణ రాష్ట్ర విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ చేయాలని విద్యార్థి సంఘాలు ఏర్పాటు చేసిన సమావేశంలో బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలో కేసీఆర్ బీసీల పట్ల వివక్ష చూపుతున్నారని ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు ఎలాగైతే పూర్తి ఫీజులు చెల్లిస్తున్నారో బీసీ విద్యార్థులకు కూడా పూర్తి ఫీజులు చెల్లించాలని డిమాండ్ చేశారు..గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు నేను ఐదు రోజులపాటు నిరాహార దీక్ష చేసి బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్ సాధించానని కాగా బలిదానాలు చేసి సంపాదించుకున్న తెలంగాణలో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీసీ విద్యార్థులకు ఫీజు రద్దు చేశారని, ప్రైవేట్ కాలేజీలు ఫీజు నియంత్రణ చట్టం లేక ఇష్టారీతిన ఫీజుల దోపిడీకి తెరలేపుతున్నాయని దానితో పేద కుటుంబాల్లో బీసీ పిల్లలు ఉన్నత చదువులకు దూరం అవుతున్నారని ఆర్ కృష్ణయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు..

# బోడుప్పల్ ప్రాథమిక పాఠశాలలో కంటి వెలుగు ప్రారంభోత్సవం

## మేయర్ శ్యామల బుచ్చిరెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్




**బోడుప్పల్, జూన్ 6 (వాయిస్ టుడే):** బోడుప్పల్ నగర పాలక సంస్థ యందలి 27వ డివిజన్ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని మేయర్ సామల బుచ్చిరెడ్డి ప్రారంభించినారు. జూన్ 5 నుండి 7 వ తేదీ వరకు అందు బాటు లో ఉంటుందని ఇప్పటికే వేల మంది బోడుప్పల్ ప్రజలు సద్విని యో గం చేసుకున్నారని ఇంక మిగిలిన వారు ఈ నెల 13 వరకు నిర్వ హించే క్యాంపును ఉపయోగించుకొని కంటి వెలుగు కార్యక్ర మం విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవిగౌడ్ మరియు కార్పొరేటర్ బంధారం అంజలీదేవి, మరియు యువనాయకులు బందారం శ్రీధర్ గౌడ్, రవి మరియు వైద్య సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నటుదాం పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం: ఎస్పీ అఖిల్



**రాజన్న సిరిసిల్ల, జూన్ 5 ( వాయిస్ టుడే):** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్నీ పునస్కరించుకొని సిరిసిల్ల పట్టణంలోని రగుడు చౌరస్తా నుండి పాత బస్టాండ్, అంబేద్కర్ చౌక్, గోపాల్ నగర్ చౌరస్తా,గాంధీ చౌక్ మీదుగా బతుకమ్మ ఘాట్ వరకు ఉత్సాహంగా కొనసాగిన సైకిల్ ర్యాలీ పాల్గొన్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్,పోలీస్ అధికారులు,యువకులు బతుకమ్మ ఘాట్ వద్ద హరితహార కార్యక్రమంలో భాగంగా యువకులతో కలసి మొక్కలు నాటి పిల్లతో సెల్ఫీ దిగిన ఎస్పీ భావితరాల వారికి స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించేందుకుగాను ప్రతి ఒక్కరు మొక్కలను నాటడం తమ వంతు భాధ్యతగా గుర్తించాల్సిన అవసరం వుందని. ఎక్కడైతే పచ్చదనం ఉంటుందో అక్కడ ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటుందని ,ఫలితంగా అక్కడ ఉండే వారి యొక్క ఆలోచన విధానం కూడా మారుతుందని అన్నారు. ప్రకృతి మనకు ఎంతో ముఖ్యమైనదని, ప్రకృతి తరువాతనే జీవకోటి భూమి పైకి వచ్చిందన్న విషయం చరిత్ర చెప్పిన సత్యం అని అన్నారు. భూ మండలం పై పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించేందుకు, ప్రాణ వాయువు అయిన ఆక్సిజన్ శాతాన్ని పెంచేందుకు, వర్షాలు పడేందుకు, విపత్తుల సమయం లో చెట్లు ఎంతగానో ఉపయోగపడతాయని , భూమి మీద పశుపక్షాదుల నివాసం చెట్లే నని , మానవ జీవన విధానం లో చెట్ల పాత్ర ఎంతో ముడిపడి ఉందని అన్నారు. మొక్కలు మానవ జీవ కోటికి ప్రాణధారము అనీ భూ భాగములో జీవ కోటికి అత్యంత అవసరము అయిన వాటిలో మొక్కలు ప్రధానమైనవి అనీ ప్రతి ఒక్కరూ తమ వంతు భాధ్యతగా నాటిన మొక్కలను ఖచ్చితంగా రక్షించాలని తెలియజేసారూ.ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండటానికి యోగ, సైకిలింగ్ ఎక్సర్సైజ్ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య,డిఎస్పీ నాగేంద్రచరి,రవికుమార్, సి.ఐ లు ఎస్.ఐ లు సిబ్బంది,యువకులు పాల్గొన్నారు.




# (యుఎల్‌బి) అవార్డు అందుకున్న పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్

## మేయర్ జక్కా వెంకట్ రెడ్డి

**పీర్జాదిగూడ, జూన్ 5 (వాయిస్ టుడే):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఆర్ఆర్ఆర్ రెడ్యూస్, రియూస్ రీసైకిల్ కేంద్రాలు ఏర్పాటు మరియు తడి, పొడి, హానికారక చెత్త సేకరణ మరియు నిర్వహణలో తీసుకుంటున్న చర్యలకు గాను తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి నుండి ఉత్తమ (యు ఎల్ బి ) అవార్డును అందుకున్న సందర్భంగా కమీషనర్ వంశీ కృష్ణ మరియు అధికారులను మేయర్ జక్క వెంకట్ రెడ్డి అభినందించరు.

# భవిష్యత్తు సవాళ్లకు ధీటైన జవాబు

## ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు



**రాజన్న సిరిసిల్ల, జూన్ 5 ( వాయిస్ టుడే):** తెలంగాణా రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నేడు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం సిరిసిల్లలో విద్యుత్ ప్రగతిపై కార్యక్రమం జరిగింది. ఈ కార్ర్యమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ బి. వినోద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణా ఆవిర్భావం నాడు 7,778 మెగావాట్ల నుండి నేడు 18,567 మెగావాట్ల కు పెరిగిందని, సౌర శక్తి 74 మెగా వాట్స్ నుండి 5,794 మెగా వాట్స్ కి పెరిగిందని, సగటు మనిషి ఉపయోగం 1,196 యూనిట్ల నుండి 2,126 యూనిట్లకు పెరిగిందని తలసరి ఆదాయం మూడు రెట్లు పెరిగినదని ఇలా అన్ని రంగాలలో అభివృద్ధి గణనీయంగా పెరిగిందన్నారు. విద్యుత్ పై ఏటా 12,000 కోట్లు ఖర్చు పెట్టి నాణ్యమైన విద్యుత్ రైతులకు 24 గం.లు అందిస్తున్నామని తెలిపారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఈ సెస్సును రద్దు చేయాలని తెలిసి స్వర్గీయ అప్పటి రాజేశ్వర రావు గారు ఆనాటి సీఎం రాజ శేఖర్ రెడ్డిని కలిసి రద్దు నిర్ణయాన్ని విరమింప చేశారన్నారు. రాజేశ్వరరావు, నర్సింగరావు, సెస్ ఏర్పాటుకు నాంది పలికారని అలాంటి సెస్ ను కాపాడుకోవడం అందరి బాధ్యత అన్నారు.

ఎమ్మెల్యే రమేష్ మాట్లాడుతూ 52 ఏండ్ల చరిత్ర కలిగిన సెస్ సహకార సంస్థ ను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉన్నదని భవిష్యత్తు సవాళ్లకు దీటైన జవాబు సహకార సంఘాల ద్వారానే సాధ్యమని అన్నారు. ఒకప్పుడు సిరిసిల్ల తాలుకాలో మర మగ్గాలు నడవాలన్న కరెంట్ బోర్లు నడవాలన్న పిండి గిర్ని నడవాలన్నా సెస్ అవసరం. ఇప్పుడు పవర్ లూం ఉన్నాయంటే అనాడు సెస్ ఉండడం వల్లనే ఇక్కడ ఇంకా పవర్ లూం లు నడుతున్నాయి. వేములవాడ లో 24 గంటల కరెంట్ 40ఏండ్ల నుండి ఇస్తున్నామంటే సెస్ సంస్థనే కారణం. ఈ ప్రాంతంలో విద్యుత్ అంటేనే సెస్ అని నేను కథలా పూర్, మేడిపల్లి మండలాలకు వెళ్ళినప్పుడల్లా సెస్ యొక్క ప్రాధాన్యత తెలుస్తుందని అన్నారు. మనమందరం సహకార సంఘాలను కాపాడు కోవాలసిన బాధ్యత మనందరిది అన్నారు. సౌర శక్తిని ఒక పైలట్ ప్రాజెక్ట్ గా సెస్ తీసుకోవాలని అన్నారు. తెలంగాణ ఆవిర్భావం జరిగాక విద్యుత్ రంగంలో పెను మార్పులు వచ్చాయన్నారు. చెన్నమనేని రాజేశ్వరరావు, నర్సింగరావు, గొట్టే భూపతి, సెస్ ఏర్పాటుకు విశేషంగా కృషి చేశారని ఆశయాలను, నమ్మకాలను మనం కాపాడాలని అన్నారు. జెడ్.పి చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ, టేస్కాబ్ చైర్మన్ కొందరి రవీందర్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు గడ్డం నర్సయ్య , సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఎం.పి.పిలు, జెడ్.పి.టి.సీలు, సర్పంచులు, ఎం.పి.టి.సీలు, సెస్ డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, సెస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలపెండింగ్ బిల్లులు విడుదల చేయాలని, చట్టాన్ని పరిరక్షించాలని ఈనెల 8 న కలెక్టరేట్ ముందు నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయండి..

## ఉపాధి హామీ చట్ట పరిరక్షణ కమిటీ పిలుపు



**5 జూన్, వాయిస్ టుడే :** జాతీయ గ్రామిణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని, పథకాన్ని ఎత్తివేతకు కేంద్ర ప్రభుత్వం లోని బిజెపి ప్రభుత్వ కుట్రలకు వ్యతిరేకంగా చట్ట పరిరక్షణ కోసం ఈ నెల 8వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఉపాధి హామీ చట్ట పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ, పీపుల్స్ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సుర్పంగ శివలింగం , తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ( బి.కే.ఎం. యు) జిల్లా అధ్యక్షుడు ఉప్పల ముత్యాలు సంయుక్త సమావేశంలో పిలుపునిచ్చినారు. సోమవారం భువనగిరిలోని సుందరయ్య భవనంలో నిర్వహించిన సంయుక్త సమావేశంలో నర్సింహ, శివలింగం, ముత్యాలు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రతి బడ్జెట్లో ఉపాధి హామీ పథకం నిధులు కోత విధించడం దుర్మార్గమన్నారు.కూలీలు చేసిన పనికి వారం రోజులలో చెల్లించాల్సిన వెతనాలు ఆరు నెలలైన వెతనాలు చెల్లించకుండ శ్రమ దొపిడికి పాల్పడుతున్నారన్నారని, సమ్మర్ అలవెన్స్ కూడా చెల్లించడం లెదన్నారు. చేసిన పనికి చట్ట ప్రకారం వేతనాలు ఇవ్వకుండా అరకొర ఇస్తున్నారని విమర్శించారు.కూలీల పని దినాలను తగ్గించడం కోసం కొత్త విధానాలను ముందుకు తీసుకొస్తున్నారని,కూలీల జాబు కార్డు, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్, ఫోన్ నెంబర్లను లింక్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలిచ్చింది. పని ప్రదేశంలో ఉదయం 7 గంటలకు సాయంత్రం 5 గంటలకు రెండుసార్లు ఫోటోలు దిగి ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేస్తేనే వేతనాలు ఇస్తామని చెప్పేదాన్ని మరియు ఈ కొత్త విధానాలను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. చట్ట ప్రకారం వారం వారం బ్లూ ఫాం, పేస్లిప్పు ఇవ్వాలి, పని ప్రదేశంలో నీడకు టెంటు, తాగడానికి మంచినీళ్లు, మెడికల్ కిట్టు, సమ్మర్ అలవెన్స్, లోకల్ ఆటో చార్జీలను ఇవ్వాలని, ప్రతి సంవత్సరం కూలీలకు ఇవ్వాల్సిన తట్ట, పారా, గడ్డపార, కొడవలి, గొడ్డలి పంటి పనిముట్లు ఇవ్వాలని, పని చూపని దగ్గర జాబ్‌కార్డుదారులకు చట్ట ప్రకారం నిరుద్యోగబృతి చెల్లించాలని, ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి కోరుతూ నిర్వహిస్తున్న ఈ ధర్నాలో ఉపాధి హామీ కూలీలు, ఉద్యోగస్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరినారు.ఇంకా ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు కొండపురం యాదగిరి, దొడ్డి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.